



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
4PM
www.suryaa.com పేజీలు: 02




## జార్ఖండ్‌లో భారత్ జోడో న్యాయ యాత్ర రద్దు


రాహుల్ గాంధీ రెండో దశ భారత్ జోడో న్యాయ యాత్ర బుధవారం జార్ఖండ్‌లో ప్రారంభం కావాల్సి ఉండగా, ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమం కారణంగా రద్దయ్యింది. రైతు ఉద్యమంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలు ఢిల్లీ వెళ్లారని, అందుకే ఈ కార్యక్రమాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందని పార్టీ వర్గాలు తెలిపాయి. పంజాబ్ రైతులు తమ డిమాండ్లు నెరవేరేందుకు ఢిల్లీలో నిరసనలు చేపడుతున్నారు. కాగా బుధవారం రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లోని గర్వా జిల్లా నుంచి జార్ఖండ్‌లో అడుగుపెట్టాల్సి ఉంది. అయితే రైతుల ఆందోళన దృష్ట్యా జార్ఖండ్‌లో భారత్ జోడో న్యాయ యాత్ర కార్యక్రమాన్ని రద్దు చేశామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సోనాల్ శాంతి తెలిపారు. రైతుల ఆందోళన అనంతరం ఈ యాత్రను పునఃప్రారంభిస్తామని తెలిపారు.

## భారీగా తగ్గిపోయిన బంగారం ధర!



పసిడి ప్రియులకు ఇది నిజంగా బంగారం లాంటి వార్తే. వారం రోజులుగా దేశవ్యాప్తంగా బంగారం ధరలు తగ్గిపోయాయి. నిన్నటి రోజున స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు ఈరోజు భారీగా దిగొచ్చాయి. వారం రోజుల వ్యవధిలో బంగారం ధరలు రూ.1000 పైగా తగ్గాయి. హైదరాబాద్‌తోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు (ఫిబ్రవరి 14) బంగారం ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.600 తగ్గి రూ.57,000 లకు దిగివచ్చింది. అలాగే 24 క్యారెట్ల పుత్తడి 10 గ్రాముల ధర రూ.660 చొప్పున తగ్గి రూ.62,180 వద్ద ఉంది. పవిత్రమైన మాఘమాసంలో బంగారం ధరలు భారీగా తగ్గడంతో మహిళలు, పసిడి ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రంలో మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ




పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో బదిలీల పర్వం కొనసాగుతోంది. మంగళవారం 40 మంది మున్సిపల్ కమిషనర్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం.. బుధవారం మరో 74 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పురుపాలక శాఖ ఈ బదిలీలు చేపట్టింది. తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా ప్రభుత్వం భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో 105 మందిని బదిలీ చేసింది. సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఆబ్కారీశాఖలో 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు ఉప కమిషనర్లు, 9 మంది సహాయ కమిషనర్లకు బదిలీ ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే పెద్ద ఎత్తున తహశీల్దార్లను ట్రాన్స్‌ఫర్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 132 మంది తహశీల్దార్లు, 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ అయ్యారు.



## ఐదోసారి రాజ్యసభకు నామినేషన్.. రూ.1,578 కోట్ల ఆస్తులను ప్రకటించిన జయా బచ్చన్

దేశంలో అత్యంత ధనిక ఎంపీగా పేరు పొందిన నటి, బాలీవుడ్ ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ భార్య జయా బచ్చన్ వరుసగా ఐదోసారి రాజ్యసభకు నామినేట్ అయిన విషయం తెలిసిందే. సమాజ్ వాదీ పార్టీ తరఫున ఆమె ఐదోసారి రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన కుటుంబ ఆస్తుల వివరాలను వెల్లడించారు.2004 నుండి సమాజ్ వాదీ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యురాలిగా పనిచేసిన జయా బచ్చన్ ఎన్నికల అఫిడవిట్‌లో రూ.1,578 కోట్ల విలువైన ఆస్తులను ప్రకటించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ వ్యక్తిగత నికర విలువ రూ.1,63,56,190 కాగా, అదే కాలానికి తన భర్త అమితాబ్ బచ్చన్ సంపద రూ.273,74,96,590గా ఎన్నికల అఫిడవిట్‌లో జయా బచ్చన్ పొందుపరిచారు. ఇక ఉమ్మడి చరాస్తుల విలువ రూ. 849.11 కోట్లుగా, స్థిరాస్తి మొత్తం రూ.729.77 కోట్లుగా పేర్కొన్నారు. తన బ్యాంక్ బ్యాలెన్స్ రూ.పది కోట్లు (10,11,33,172)గా చూపించారు. తన భర్త అమితాబ్ బచ్చన్ బ్యాంక్ బ్యాలెన్స్ రూ.120,45,62,083గా వెల్లడించారు. ఇక ఈ జంట వద్ద మొత్తం రూ.90 కోట్లకు పైగా విలువైన బంగారు ఆభరణాలు ఉన్నాయి. తన వద్ద రూ. 40.97 కోట్ల విలువైన ఆభరణాలు ఉన్నట్లు జయా బచ్చన్ ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచారు.



## రైతులపై మరోసారి టియర్ గ్యాస్ ప్రయోగం

ఢిల్లీ చలో నిరసన కార్యక్రమంలో భాగంగా దేశ రాజధాని శివారులో ఉన్న రైతులపై మరోసారి బాష్ప వాయువు ప్రయోగం జరిగింది. రెండోరోజు శంభు సరిహద్దులో బుధవారం ఉదయం ఈ ఘటన జరిగినట్లు రైతులు తెలిపారు. హరియాణా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారని పేర్కొన్నారు. రైతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హరియాణా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంట్ బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. రైతులను అడ్డుకునేందుకు కాంక్రీటు దిమ్మెలు, ఇనుప కంచెలు, మేకులు, కంటైనర్ల గోడలతో బహుళ అంచెల్లో బ్యారికేడ్లను పెట్టారు. రహదారుల దిగ్బంధంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక చోట్ల కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచాయి. మరోవైపు నిరసనకారులపై బాష్ప వాయువు ప్రయోగించేందుకు వాడే డ్రోన్లు పంజాబ్ భూభాగంలోకి రావడంపై ఆ రాష్ట్ర అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు పటియాలా డిప్యూటీ కమిషనర్ షౌకత్ అహ్మద్.. అంబాలా డీసీకి లేఖ రాశారు. శంభు సరిహద్దుల్లో డ్రోన్లు తమ భూభాగంలోకి రావొద్దని తేల్చిచెప్పారు. ప్రస్తుతానికైతే డ్రోన్ల కదలికలు ఆగిపోయాయని అహ్మద్ బుధవారం వెల్లడించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' మంగళవారం రణరంగమైన విషయం తెలిసిందే. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. బారికేడ్లను ధ్వంసం చేసుకుని నగరంలోకి ప్రవేశించేందుకు యత్నించిన నిరసనకారులపై పోలీసులు డ్రోన్ సాయంతో బాష్ప వాయువును ప్రయోగించారు. ఇలా టియర్ గ్యాస్ కోసం డ్రోన్లను వాడడం ఇదే తొలిసారి.

## అమెరికాలో మంచు తుపాను.. స్కూల్స్ బంద్, 1200 విమానాలు రద్దు!



అమెరికాలోని ఈశాన్య యునైటెడ్ స్టేట్స్‌ను తీవ్ర మంచు తుపాను తాకింది. మంగళవారం ఉదయం నుంచే ఈశాన్య ప్రాంతంలో భారీగా మంచు కురుస్తోంది. దాంతో చాలా చోట్ల భారీగా హిమపాతం నమోదైంది. శీతాకాలపు మంచు తుఫాను కారణంగా ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. 1200 విమానాలు రద్దయాయి. కొన్ని చోట్ల విద్యుత్ నిలిచిపోయింది. మరోవైపు పాఠశాలలు మూతపడ్డాయి. న్యూయార్క్, మస్సాచుసెట్స్, పెన్సిల్వేనియా సహా పలు ప్రాంతాల్లో ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. పెన్సిల్వేనియా నుంచి మస్సాచుసెట్స్ వరకు ఉన్న పట్టణాల్లో మంగళవారం ఉదయం నుంచే మంచు పడడంతో దాదాపు ఐదు కోట్ల మంది ఇబ్బంది పడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తుపాను కారణంగా పెన్సిల్వేనియాలో ఓ స్నో మొబైలర్ ప్రాణాలు కోల్పోయాడు. కనెక్టికట్‌లోని ఫర్మింగ్టన్ పట్టణంలో దాదాపు 15.5 అంగుళాల మంచు కురిసింది. గత రెండేళ్లలో ఇలాంటి మంచు తుపాన్‌ను చూడలేదని స్థానికులు పేర్కొన్నారు. సుమారు 10-20 సెంటీమీటర్ల మంచు, గంటకు 64 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందట. భారీగా మంచు కురుస్తున్న నేపథ్యంలో కొన్ని ఈశాన్య రాష్ట్రాల్లో వాహనాలు రోడ్లపై ప్రయాణించడాన్ని నిషేధించారు. తప్పనిసరిగా ప్రయాణించవలసి వస్తే.. మాస్ ట్రాన్సిట్‌ని ఉపయోగించాలని అధికారులు సూచించారు. న్యూయార్క్, బోస్టన్‌లలో దాదాపు 1200 విమానాలు రద్దు కాగా.. 2700 విమాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూయార్క్ నగరంలో 2.5 అంగుళాల హిమపాతం నమోదైంది. ఉత్తర న్యూయార్క్ నగర శివారు ప్రాంతాలు మరియు కనెక్టికట్, రోడ్ ఐలాండ్ సహా ఆగ్నేయ మసాచుసెట్స్‌లో అదనపు మంచు కురిసే అవకాశం ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ అంచనా వేసింది.

## Valentine's Day Movie Posters


















## బడా తమిళ మూవీ ఆఫర్ అందుకున్న 'సప్త సాగరాలు దాటి' నటి ?

ఇటీవల రక్షిత్ శెట్టి హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా హేమంత్ ఎమ్ రావు దర్శకత్వంలో కన్నడలో తెరకెక్కిన సప్త సాగరాదాచే ఎల్లో మూవీ రెండు భాగాలు కూడా మంచి విజయం అందుకున్నాయి. ఇక ఈ మూవీస్ తెలుగులో సాగరాలు దాటి టైటిల్ తో రిలీజ్ అయి ఇక్కడి ఆడియన్స్ ని కూడా అలరించాయి. ఈ సినిమాల్లో నటిగా తన ఆకట్టుకునే అందం, అభినయంతో రుక్మిణి వసంత్ ఆడియన్స్ ని అల రించారు. మ్యాటర్ ఏమిటంటే, తాజాగా ఈ యువ నటి తమిళ ఒక బడా అఫర్ అందుకున్నట్లు లేటెస్ట్ కోలీవుడ్ వర్గాల బజ్. దాని ప్రకారం శివకార్తికేయన్ తో త్వరలో ఏ ఆర్ మురుగదాస్ తెరకెక్కించనున్న మూవీలో ఆమె హీరోయిన్ గా ఎంపికైనట్లు చెప్తున్నారు. గ్రాండ్ లెవెల్లో రూపొందనున్న ఈ మూవీ ద్వారా ఆమె హీరోయిన్ గా కోలీవుడ్ ఎంట్రీ ఖాయం అంటున్నారు. అయితే దీని పై అఫీషియల్ కన్ఫర్మేషన్ మాత్రం రావాల్సి ఉంది. యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందనున్న ఈ మూవీకి అనిరుద్ సంగీతం అందించనున్నారు.

## కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల..
# రాజస్థాన్‌లో సోనియా నామినేషన్ దాఖలు




కాంగ్రెస్ తరఫున రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను పార్టీ విడుదల చేసింది. దీనిలో అందరూ ఊహించినట్లే ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి బరిలోకి దిగ నున్నారు. ఇక బిహార్ నుంచి అఖిలేశ్ ప్రసాద్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండోరె పోటీ చేయనున్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకొన్నట్లు కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన జారీ చేశారు. సోనియా గాంధీ ఇప్పటికే జైపుర్ చేరుకొన్నారు. ఆమె వెంట రాహుల్, ప్రియాంక కూడా ఉన్నారు. విమానాశ్రయంలో వారికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ స్వాగతం పలికారు. 12గంటల సమయంలో ఆమె తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ ఎన్నికతో తొలిసారి ఆమె పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు. ప్రస్తుతం ఆమె యూపీలోని రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయడంలేదు. రాజస్థాన్ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి కాంగ్రెస్‌కు దక్కనుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. గాంధీ కుటుంబం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యే రెండో నేతగా సోనియా నిలవబోతున్నారు.



# అసెంబ్లీ నుండి బీఆర్ఎస్ వాకౌట్

తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. తొలి సమావేశంలోనే అధికార, విపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అధికార పార్టీ నేతల తీరును నిరసిస్తూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చేశారు. నిన్న కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్, సీపీఐ, ఏఐఎం ఎమ్మెల్యేలు సందర్శించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీకి రావాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఆహ్వానించారు. నిన్న మేడిగడ్డ నుంచి కూడా మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే కేసీఆర్ హాజరు కాలేదు. కాగా నేడు అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చకు కోరం లేదని తొలుత బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. 18 మంది మండి సభ్యులు ఉన్నారని మంత్రి శ్రీధర్ బాబు సమాధాన మిచ్చారు. 14 మంది మాత్రమే ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రూలింగ్ జారీ చేశారు. బడ్జెట్ చర్చలో బీఆర్ఎస్ తరఫున కడియం శ్రీహరి పాల్గొన్నారు. బడ్జెట్‌పై ఎవరు సమాధానం చెబుతారని కడియం ప్రశ్నించారు. కొన్ని కారణాల వల్ల ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సభకు హాజరుకాలేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. బడ్జెట్ చర్చపై ప్రభుత్వం సీరియస్ గా లేదని స్పష్టమవుతోందని కడియం శ్రీహరి అన్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన, సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ విమర్శలు చేయగా, సీఎం రేవంత్ కౌంటర్ ఇచ్చారు. మంగళవారం నల్గొండ సభలో కేసీఆర్ భాష సరైనదేనా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మనం దాని గురించి చర్చిద్దామా? అంటూ సవాల్ విసిరారు. ఇదేనా తెలంగాణ సంప్రదాయం? అని నిల దీశాడు. గుంతలా పడిపోయిన బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదు. అని నిలదీశాడు. చర్చకు రావాలంటే పారిపోయారంటూ సీఎం రేవంత్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం తీరును నిరసిస్తూ వారు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. కాళేశ్వరం, గోదావరి జలాలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు ఆసక్తి లేదు.. సభ నుంచి ఎప్పుడు వెళ్లిపోతామా? చూస్తున్నారని కాంగ్రెస్ సభ్యులు ఈ సందర్భంగా విమర్శించారు.




## బండి సరోజ్ కుమార్ దర్శకత్వంలో
# పరాక్రమం

గల్లీ క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కుతున్న పరాక్రమం చిత్రం 2024 సమ్మర్ లో విడుదలకు సిద్ధం అవుతోంది. గతం లో డిజిటల్ లో విడుదల అయిన మాంగల్యం చిత్రం బండి సరోజ్ కుమార్ కి మంచి పేరు సంపాదించి పెట్టింది. ఇప్పుడు పరాక్రమం చిత్రం గల్లీ క్రికెట్ నేపథ్యంలో ఉంటుంది. సినిమా అభిమానులకి, క్రికెట్ అభిమానులకు మరియు బండి సరోజ్ కుమార్ ఫాన్స్ కి ఈ చిత్రం అలరించబోతోంది. బండి సరోజ్ కుమార్ పరాక్రమం చిత్రంలో హీరో గా నటించడమే కాకుండా దర్శకత్వం, సంగీతం, ఎడిటింగ్, రచన, పాటలు మరియు నిర్మాతగా కూడా వ్యవహరించారు. గతంలో తన మూడు సినిమాలు డిజిటల్ లో వాచ్ అండ్ పే (డబ్బు కట్టి సినిమా చూసే పద్ధతి) ద్వారా విడుదల చేసి, విజయం సాధించారు, ఇప్పుడు ఈ పరాక్రమం చిత్రాన్ని థియేటర్ లో తన సొంత బ్యానర్ బి ఎస్ కె మెయిన్ స్ట్రీమ్ ద్వారా విడుదల చేస్తున్నారు.




## కొనసాగుతున్న
# పేటీఎం షేర్ల పతనం..

పేటీఎం షేర్ల పతనం కొనసాగుతోంది. బుధవారం కంపెనీ స్టాక్ ధర మరో 9 శాతానికి పైగా కుంగింది. రూ.342 వద్ద 52 వారాల కనిష్ఠాన్ని తాకింది. 2023 అక్టోబర్‌లో నమోదైన ఏడాది గరిష్ఠం రూ.998.3తో పోలిస్తే ఇప్పటి వరకు 65.5 శాతం నష్ట పోయింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై జనవరి 31న ఆర్‌బీఐ ప్రకటించిన ఆంక్షల తర్వాత అధికంగా కుంగింది. అప్పటి నుంచి 53 శాతానికి పైగా నష్టపోయింది. దాదాపు రూ.26,000 కోట్ల మదుపర్ల సంపద ఆవిరైంది. మరోవైపు పేటీఎం ఇబ్బందులకు ఇప్పట్లో తెరపడే సూచనలు కనిపించడం లేదు. కంపెనీపై ఆంక్షలను సమీక్షించటం లేదని ఆర్‌బీఐ సోమవారం వెల్లడించింది. ఫలితంగా పలు బ్రోకరేజీ సంస్థలు షేరు టార్గెట్ ధరను కుదించాయి. పీపీబీఎల్‌పై RBI ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. 2024 ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆదేశించింది. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సీఎంసీ) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా చేయొద్దని తెలిపింది. సమగ్ర పరిశీలన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి వీటిని సడలించడంపై ఎలాంటి సమీక్ష జరపడం లేదని సోమవారం స్పష్టం చేసింది.



## నాకేం టైటిల్స్ పెట్టొద్దు:
# వాణి కపూర్

వాణీ కపూర్ గతంలో నేచురల్ స్టార్ నాని సరసన ఆహా కళ్యాణం చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాణి కపూర్ గ్లామర్ క్వీన్ గా బాలీవుడ్ లో క్రేజ్ సొంతం చేసుకుంది. బాలీవుడ్ టాల్ బ్యూటీ వాణీ కపూర్ ఇప్పటికీ సరైన క్రేజ్ కోసం ప్రయత్నిస్తోంది. అందం ఉన్నపటికీ సక్సెస్ కాలేకపోతోంది. అప్పుడప్పుడూ ఈ ముద్దుగుమ్మకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. కానీ పాపులర్ కాలేకపోతోంది. ఎందుకంటే బాలీవుడ్ దర్శకులు ఈమెని పక్కన పెడుతున్నారు. హృతిక్ రోషన్ వార్ చిత్రంలో వాణీ కపూర్ డ్యాన్స్, బికినిలో అందాలకు కుర్రాళ్లు చిత్తైపోయారు. కానీ పాపులర్ కాలేకపోతోంది. ఎందుకంటే బాలీవుడ్ దర్శకులు ఈమెని పక్కన పెడుతున్నారు. హృతిక్ రోషన్ వార్ చిత్రంలో వాణీ కపూర్ డ్యాన్స్, బికినిలో అందాలకు కుర్రాళ్లు చిత్తైపోయారు. షంషేరా భారీ బడ్జెట్ లో తెరకెక్కిన చిత్రం కావడంతో భారీ అంచనాలతో విడుదలయింది. తన గ్లామర్ ఒలకబోయడానికి ఇదే సరైన సమయం అని భావించిన వాణీ కపూర్ రెచ్చిపోయింది. తాజాగా వాణి కపూర్ కుర్రాళ్ళు ఉక్కిరి బిక్కిరి అయ్యేలా అందాల జాతర చేసింది. కుర్రాళ్ళకి మెంటలెక్కించేలా సొగసుతో కైపెక్కించే ఫోజులు ఇచ్చింది.

## వరల్డ్ రికార్డు సెట్ చేసిన "డెడ్ పూల్ 3".!

మార్వెల్ స్టూడియోస్ నుంచి ఇప్పుడు వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సాలిడ్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం డెడ్ పూల్ సిరీస్ లో మూడో చిత్రం అయినటువంటి చిత్రం "డెడ్ పూల్ అండ్ వోల్వరైన్". మరి హీరోలు రేయాన్ రొనాల్డ్స్ అలాగే హ్యూ జాక్ మాన్ లు నటించిన ఈ చిత్రంపై మొదటి నుంచి కూడా భారీ లెవెల్లో అంచనాలు ఉన్నాయి. మరి ఈ అంచనాలు నడుమ మొన్న సినిమా ట్రైలర్ రిలీజ్ చేయగా ఈ అంచనాలు అందుకొని ఈ ట్రైలర్ ఇప్పుడు వరల్డ్ రికార్డు సెట్ చేసినట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. ఇదే మార్వెల్ స్టూడియోస్ నుంచి ఉన్న క్రేజీ చిత్రం "స్పైడర్ మ్యాన్ నో వే హోమ్" ట్రైలర్ 355.5 మిలియన్ వ్యూస్ ని అందుకోగా దీనిని జస్ట్ రెండు రోజుల్లోనే 365 మిలియన్స్ తో డెడ్ పూల్ 3 క్రాస్ చేసేసి సరికొత్త వరల్డ్ రికార్డు సెట్ చేసి అదరగొట్టింది. మరి ఈ సినిమా విషయంలో ఇది జస్ట్ ఆరంభం మాత్రమే అని చెప్పాలి.





## అధ్యక్షుడిగా బైడెన్‌ను తొలగించండి:
# కమలా హారిస్‌కి అభ్యర్థన

జ్ఞాపకశక్తి, వయసుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన దేశ పాలకుడిగా వ్యవహరించడం ఇబ్బందికరమని పశ్చిమ వర్జీనియా అటార్నీ జనరల్ పాట్రిక్ మోరిసే అభిప్రాయపడ్డారు. పదవి నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు లేఖ రాశారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో దేశాల పేర్ల విషయంలో గందరగోళానికి గురికావడాన్ని మోరిసే ఎత్తి చూపారు. "బైడెన్ జ్ఞాపక శక్తిలో మార్పును అమెరికన్లు చాలా కాలంగా గమనిస్తున్నారు. బహిరంగ సభల్లో, విదేశీ నేతలతో సమావేశాల సమయంలోనూ స్పష్టంగా కనిపించింది. అధ్యక్షుడిగా కొనసాగడానికి ఆయన అర్హులుకారని అర్థమవుతోంది. సీనియర్ నేతలు సైతం బైడెన్ వయసుపై విమర్శలు గుప్పిస్తున్నారు. 25వ సవరణను అమలు చేసి.. ఆయనను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి. అమెరికాకు మానసికంగా దృఢంగా ఉన్న అధ్యక్షుడు అవసరం" అని లేఖలో పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు కెనడీ హత్య తర్వాత 1965లో కాంగ్రెస్ 25వ సవరణకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం అధ్యక్షుడు శారీరంగా, మానసికంగా ఫిట్‌గా లేరని వైస్ ప్రెసిడెంట్, కేబినెట్ సభ్యులు భావిస్తే.. ఆయనను పదవి నుంచి తొలగించే అధికారం ఉంటుందని మోరిసే గుర్తు చేశారు.